




# కరపత్రం

SINCE 2014

గురువారం డిసెంబర్ 25 2025 | సంపుటి : 2 | సంచిక : 81 | - శివప్రసాద్, మేనేజింగ్ ఎడిటర్ | పేజీలు :4




## సర్పంచ్‌లకు సీఎం రేవంత్ శుభవార్త

- పెద్ద పంచాయితీలకు పది, చిన్నవాటికి 5 లక్షల నజరానా
- నేరుగా విడుదల చేస్తానని ప్రకటన
- గ్రామాల అభివృద్ధికి నడుం బిగించాలని పిలుపు
- గ్రామాల అభివృద్ధితోనే దేశాభివృద్ధి సాధ్యమని సూచన
- కేంద్రం నుంచి మార్చిలోగా 3వేల కోట్లు వస్తాయని వెల్లడి
- కొడంగల్‌లో సర్పంచ్‌ల సన్మాన కార్యాక్రమంలో రేవంత్ వెల్లడి

**మహబూబ్‌నగర్,డిసెంబర్24 :** గ్రామాల అభివృద్ధికి కొత్త సర్పంచ్‌లు తమవంతుగా కృషి చేయాలని, వారికి ప్రభుత్వం తోడ్పాటుగా ఉంటుందని సిఎం రేంవత్ రెడ్డి అన్నారు. గ్రామాల అభివృద్ధి కోసం సర్పంచ్‌లకు నేరుగా నిధులు అందిస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. కొడంగల్ నియోజకవర్గం పరిధిలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్‌లకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడిన సీఎం.. సర్పంచ్‌లకు శుభవార్త చెప్పారు. గ్రామాల అభివృద్ధి కోసం సర్పంచ్‌లకు నేరుగా నిధులు అందిస్తామని చెప్పారు. పెద్ద గ్రామాలకు రూ. 10 లక్షలు, చిన్న గ్రామాలకు రూ. 5 లక్షలు చొప్పున ఇస్తామన్నారు. సర్పంచ్‌లకు స్పెషల్ డెవలప్‌మెంట్ ఫండ్ కింద నిధులు ఇస్తామని సీఎం తెలిపారు. మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలకు సంబంధం లేకుండా నిధులు ఇస్తామని తెలిపారు. అలాగే గ్రామాల్లో అర్హులందరికీ రేషన్ కార్డులు జారీ చేస్తాని సీఎం ప్రకటించారు. కేంద్రం నుంచి 3వేల కోట్లు రావాల్సి ఉందని, మార్చిలోగా వాటిని తెచ్చే బాధ్యత తనదని, వాటిని నేరుగా గ్రామాలకు అందచేస్తామని అన్నారు.

ఈ నిధులతో గ్రామాల్లో పనులు మొదలు పెట్టాలన్నారు. మీ సహకారం వల్లే నేను ఇంతటివాడిని అయ్యాను. 2009 నుంచి నన్ను మీ భుజాలపై మోశారు. కొడంగల్‌ను దేశానికే ఆదర్శంగా తీర్చిదిద్దుతా. గ్రామాలు బాగుంటేనే దేశం బాగుంటుంది. గ్రామాల్లో వివక్ష లేకుండా పరిపాలన సాగాలి. పార్టీలు.. పంతాలకు పోకుండా కలిసికట్టుగా పనిచేయాలి. గ్రామాల అభివృద్ధికి పాటుపడేలా సర్పంచ్‌లు ఉండాలి.

2లో..

### నిజామాబాద్‌లో అత్యధిక

## సర్పంచ్‌ల గెలుపు




- రాబోయే స్థానిక ఎన్నికల్లోనూ సత్తా చాటుతాం
- కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చే జీవోలు పారదర్శకం
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజినరీ నేత
- టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమర్ గౌడ్

**నిజామాబాద్,డిసెంబర్24 :** రాష్ట్రంలో అత్యధిక కాంగ్రెస్ సర్పంచులు నిజామాబాద్ జిల్లాలోనే గెలుపొందారని.. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ సత్తా చాటుతామని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చే జీవోలు పారదర్శకంగా ఉంటాయన్నారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ఒక్క జీవోను కూడా బహిర్గతం చేయలేదన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒక విజన్ ఉన్న నాయకుడని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమర్ గౌడ్ అన్నారు. రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా సీఎం రేవంత్ రెడ్డి పాలన కొనసాగిస్తున్నారని పేర్కొన్నారు. గ్లోబల్ సమ్మిట్‌లో రూ.1.70 లక్షల కోట్లు విలువైన పెట్టుబడులకు ఒప్పందం కుదరడం ఇందుకు ఉదాహరణ అని అన్నారు. ప్రజా ప్రభుత్వం పాలనలో పదేళ్ల విధ్వంసం నుంచి వికాసం దిశగా ముందుకు వెళ్తున్నామని వెల్లడించారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై అనవసరంగా విమర్శలు చేస్తే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. కేసీఆర్ నోరు జారి మాట్లాడితే తమ ప్రతాపం చూపిస్తామని మందలించారు. ఆయనలా దిగజారి తాము మాట్లాడమని చెప్పుకొచ్చారు. ప్రజలే కేసీఆర్ అండ్ కోకు బుద్ధి చెబుతారని వార్నింగ్ ఇచ్చారు. ప్రజలకు మంచి చేస్తున్న తమ ప్రభుత్వంపై బీఆర్ఎస్ నాయకులు విషం కక్కుతున్నారని ధ్వజమెత్తారు. తమ ప్రభుత్వంలో ప్రతి పైసా ప్రజల కోసమే ఖర్చు చేస్తున్నామని స్పష్టం చేశారు. ఒక్క రూపాయి కూడా తాము దుర్వినియోగం చేయట్లేదని పేర్కొన్నారు.

2లో..

## సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు బుద్ది చెప్పారు

- రేవంత్ రెడ్డి ఊరూరా ప్రచారం చేసినా ఫలితం రాలే
- బిఆర్ఎస్ సర్పంచ్‌ల అభినందనలో హరీష్ రావు

**మెదక్,డిసెంబర్24 :** సర్పంచ్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ దెబ్బకు సీఎం రేవంత్‌రెడ్డి ఎన్నికలంటేనే గడగడ వణుకుతున్నడని మాజీ మంత్రి హరీశ్‌రావు ఎద్దేవా చేశారు.



మిగతాది 2లో



2లో

## మరో మైలురాయిని అందుకున్న ఇస్రో

- బాహుబలి రాకెట్ ప్రయోజం విజయవంతం
- అమెరికా పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టామన్న ఇస్రో చైర్మన్

**తిరుపతి,డిసెంబర్24 :** భారత అంతరిక్ష పరిశోధాన సంస్థ ఇస్రో మరో మైలురాయిని చేరింది.
శ్రీహరి కోటలో బాహుబలి రాకెట్ ప్రయోగం విజయవంతం అయ్యింది. అమెరికాకు చెందిన భారీ కమ్యూనికేషన్ శాటిలైట్ బ్లూ బర్డ్ బ్లాక్-2ను ఈ రాకెట్ విజయవంతంగా నింగిలోకి తీసుకెళ్లింది. తొలిసారిగా ఇంతటి భారీ ఉపగ్రహాన్ని ఇస్రో నింగిలోకి పంపింది. కేవలం 15 నిమిషాల్లోనే బ్లూబర్డ్ ప్రయోగం



2లో

## పంచాయితీలకు వెంటనే నిధులు ఇవ్వాలి

- లేకుంటే రాష్ట్ర ప్రభుత్వంం మెడుల వంచుతాం
- కేంద్ర మంత్రి బండి సంజయ్ హెచ్చరిక

**కరీంనగర్,డిసెంబర్24 :** గ్రామ పంచాయతీలకు నెలరోజుల్లోగా నిధులు విడుదల చేయాలని.. లేకుంటే రాష్ట్ర ప్రభుత్వం మెడలు వంచుతామని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ హెచ్చరించారు.



## ఇప్పటం గ్రామంలో పర్యటించిన పవన్ కళ్యాణ్

- ఇండ్ల నాగేశ్వరమ్మ నివాసానికి వెళ్లి ఆమెకు పరామర్శ
- కొత్తబట్టలు పెట్టి, 50వేల చెక్కు అందచేత
- వికాలాంగ మనవడికి లక్ష చెక్కు అందించిన పవన్

**గుంటూరు,డిసెంబర్ 24 :** గ్రామస్థురాలు ఇండ్ల నాగేశ్వరమ్మకు ఇచ్చిన హామీ మేరకు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ జిల్లాలోని ఇప్పటం గ్రామంలో బుధవారం పర్యటించారు. ఈ సందర్భంగా వృద్ధురాలు ఇండ్ల నాగేశ్వరమ్మ నివాసానికి వెళ్లి ఆమెను పరామర్శించారు. నీ బిడ్డగా నీ ఇంటికి వచ్చానంటూ నాగేశ్వరమ్మ కాళ్లకు పవన్ నమస్కరించారు.

మిగతాద్ది 2 లో

## నేను కాంగ్రెస్ పార్టీలోనే ఉన్నా

- ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్

**హైదరాబాద్,డిసెంబర్24 :** తాను కాంగ్రెస్ పార్టీలోనే ఉన్నానని ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ అన్నారు. మిగతా ఫిరాయింపు ఎమ్మెల్యేలు ఎవరు, ఏ పార్టీలో ఉన్నారో తనకు తెలియదని



వ్యాఖ్యానించారు. 'నేను ఏ పార్టీలో ఉంటే ఆ పార్టీ గెలుస్తుంది. జీహెచ్ఎంసీలో కాంగ్రెస్, ఎంఐఎం కలిపి మొత్తం 300 డివిజన్లు గెలుస్తాయి. గ్రేటర్ హైదరాబాద్ అంతటా ప్రచారం చేస్తా.. కాంగ్రెస్ పథకాలను వివరిస్తా అని దానం నాగేందర్ తెలిపారు. బీఆర్ఎస్ పార్టీలో గెలిచిన 10 మంది ఫిరాయింపు ఎమ్మెల్యేలపై అనర్హత వేటు దిశగా గులాబీ పార్టీ పోరాటం చేస్తున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ఫిరాయింపు ఎమ్మెల్యేలు అందరూ తాము బీఆర్ఎస్ పార్టీలోనే ఉన్నామని చెబుతున్నారు. ఈ క్రమంలో దానం నాగేందర్ మాత్రం తాను కాంగ్రెస్‌లో ఉన్నానని ఒప్పుకున్నారు. హైకమాండ్ నుంచి స్పష్టమైన హామీ రావడంతోనే దానం నాగేందర్ ఈ ప్రకటన చేశారని రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది.



2లో..

## పరుగెత్తుతుండగా గుచ్చుకున్న పెన్సిల్

రక్తస్రావంతో చిన్నారి విద్యార్థి మృతి

**ఖమ్మం,డిసెంబర్24 :** తను రాసుకునే పెన్సిల్ విద్యార్థి ప్రాణం తీసింది. ఈ ఘటన ఖమ్మం జిల్లా కూసుమంచి మండలంలోని నాయకన్ గూడెంలో బుధవారం జరిగింది. విహార్ (6) స్థానిక ప్రైవేటు పాఠశాలలో యూకేజీ చదువుతున్నాడు.

## గుజరాత్ నుంచి తీసుకు వచ్చి పిల్లల విక్రయం



2లో..

- 20మంది ముఠా సభ్యులను పట్టుకున్నాం
- మాదాపూర్ డీసీపీ రితు రాజ్ వెల్లడి

**హైదరాబాద్,డిసెంబర్24** చిన్నారుల అక్రమ రవాణాకు పాల్పడుతున్న ముఠాను మాదాపూర్ ఎస్‌వోటీ పోలీసులు అరెస్టు చేశారు. వివరాలను మాదాపూర్ డీసీపీ రితు రాజ్ మీడియా సమావేశంలో వెల్లడించారు. గుజరాత్ నుంచి చిన్నారులను తీసుకొచ్చి హైదరాబాద్, మంచిర్యాలలో విక్రయించారు. దాదాపు 20 మంది ముఠా సభ్యులను అదుపులోకి తీసుకున్నాం. ముఠాలో సృష్టి ఫెర్టిలిటీ కేసుకు సంబంధించిన నిందితులు ఉన్నట్టు గుర్తించాం. సృష్టి కేసులో బెయిల్‌పై వచ్చి చిన్నారులను విక్రయిస్తున్నారు. ఒక్కో చిన్నారిని రూ.4లక్షల నుంచి రూ.5 లక్షలకు విక్రయిస్తున్నట్టు దర్యాప్తులో తేలిందని డీసీపీ తెలిపారు.

## ఫోన్ ట్యాపింగ్ కేసు.. సిట్ చేతికి కీలక పెన్ డ్రైవ్




2లో..

**హైదరాబాద్:** తెలంగాణలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో ఒక పెన్ డ్రైవ్ కీలక ఆధారంగా మారింది. ఈ పెన్ డ్రైవ్‌లో వందల సంఖ్యలో ఫోన్ నెంబర్లను సిట్ అధికారులు గుర్తించినట్టు తెలిసింది. దీంతో, పెన్ డ్రైవ్ ఆధారంగా ప్రభాకర్ రావును సిట్ అధికారులు ప్రశ్నిస్తున్నట్టు సమాచారం.వివరాల మేరకు.. ఫోన్ ట్యాపింగ్ కేసులో పెన్ డ్రైవ్ చుట్టూనే ప్రస్తుతం స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీమ్ విచారణ కొనసాగుతోంది.

# మరో మైలురాయిని అందుకున్న ఇస్రో

మొదటి పేజీ తరువాయి

విజయవంతమైంది. అమెరికాకు చెందిన ఏఎస్‌టీ స్పేస్ మొబైల్ సంస్థతో కలిసి ఇస్రో ఈ ప్రయోగం నిర్వహించింది. ప్రపంచంలో ఎక్కడి నుంచైనా 4.జి, 5జి సేవలను బ్లూ బార్డ్ బ్లాక్-2 అందించనుంది. ఎల్‌వీఎం 3 రాకెట్ సిరీస్‌లో ఇది 9వ ప్రయోగం. ఈ సందర్భంగా ఇస్రో చైర్మన్ నారాయణన్ మాట్లాడుతూ.. బాహుబలి ప్రయోగం విజయవంతమైందన్నారు. ఎల్‌వీఎంప్రయోగాల్లో సంపూర్ణ విజయాలు సాధిస్తున్నా మని తెలిపారు. అతి తక్కువ సమయంలో రాకెట్ రూపొందించి విజయవంతం చేశామన్నారు. అమెరికన్ కస్టమర్ కోసం ప్రయోగం చేపట్టామని చెప్పారు. ప్రపంచంలో అత్యుత్తమ ప్రయోగాల్లో ఇది ఒకటన్నారు. 34 దేశాలకు ఇస్రో సేవలందిస్తోందని అన్నారు. గగన్‌యాన్ కోసం ఈ ప్రయోగం మరింత ఆత్మవిశ్వాసం కలిగిస్తోందని తెలిపారు. ఇస్రోపై అమెరికా పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టామని ఇస్రో చైర్మన్ తెలిపారు. ఈ ప్రయోగం ఇస్రోకి చారిత్రాత్మకమైన విజయమన్నారు. వాణిజ్య ప్రయోగాలలో మరోసారి సత్తా చాటామని తెలిపారు. అత్యంత కీలకమైన ఈ ప్రయోగం 52 రోజుల్లోనే సిద్ధం చేసి ప్రయోగం చేపట్టామని చెప్పారు. మన శాస్త్రవేత్తల సమిష్టి విజయం.. ఎల్‌వీఎం 3 - ఎం 6 రాకెట్ ప్రయోగం అని చెప్పుకొచ్చారు. ఈ ప్రయోగ విజయం తమకు అత్యంత ధైర్యాన్ని కల్పించిందన్నారు. ఎల్‌వీఎం ప్రయోగాలలో ఈ ప్రయోగం మూడవ వాణిజ్య ప్రయోగమని వెల్లడించారు. ఎల్‌వీఎం రాకెట్లనే చంద్రయాన్ 4, 5కు ఉపయోగిస్తున్నామన్నారు. భవిష్యత్తులో మానవ రహిత ప్రయోగాలని చేపట్టబోతున్నామని ప్రకటించారు. వాణిజ్య ప్రయోగ ఒప్పందాలు పూర్తయిన వెంటనే వరస వాణిజ్య ప్రయోగాలని చేపడుతున్నామన్నారు. భవిష్యత్తులో నావిగేషన్ ప్రయోగాలు, అంతరిక్షంలో స్పేస్ స్టేషన్‌ను ఏర్పాటు చేస్తున్నామని ఇస్రో చైర్మన్ నారాయణన్ పేర్కొన్నారు.

# పంచాయితీలకు వెంటనే నిధులు ఇవ్వాలి

మొదటి పేజీ తరువాయి

రెండేళ్లుగా రాష్ట్రంలోని పంచాయతీలకు నిధులు ఇవ్వలేదంటూ కాంగ్రెస్ ప్రభుత్వంపై ఆయన మండిపడ్డారు. బుధవారం కరీంనగర్‌లో కేంద్ర మంత్రి బండి సంజయ్ మాట్లాడుతూ.. పంచాయితీలకు ఇచ్చిన నిధులన్నీ కేంద్రానివే అని స్పష్టం చేశారు. పంచాయతీలకు ఇచ్చిన నిధులపై శ్వేత పత్రం విడుదల చేయాలంటూ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎన్నికల కోడ్ రాకముందే.. నిధులు కేటాయించాలని ఈ సందర్భంగా ప్రభుత్వానికి ఆయన సూచించారు. ఇటీవల తెలంగాణలో మూడు విడతలుగా గ్రామ పంచాయతీ ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అత్యధిక గ్రామ పంచాయతీలను గెలుచుకుంది. గ్రామ సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు, వార్డు సభ్యులు.. మంగళవారం బాధ్యతలు చేపట్టారు. అయితే ఈ పంచాయతీలకు వెంటనే నిధులు విడుదల చేయాలంటూ కేంద్ర మంత్రి బండి సంజయ్.. రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదీకాక.. రాష్ట్రవ్యాప్తంగా ఎంపీపీ, జెడ్పీటీసీ ఎన్నికలు నిర్వహించేందుకు సర్కార్ కసరత్తు చేస్తుంది. వీటిని సంక్రాంతి పండగ వెళ్లిన తర్వాత చేపట్టాలని భావిస్తుంది. ఒకవేళ ఈ ఎన్నికల నోటిఫికేషన్ వెలువడితే.. ఎన్నికల కోడ్ అమల్లోకి వస్తుంది. ఇది నిధుల విడుదలకు అడ్డంకిగా మారుతోంది. ఈ నేపథ్యంలో సాధ్యమైనంత త్వరగా పంచాయతీలకు నిధులు విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కేంద్ర మంత్రి బండి సంజయ్ డిమాండ్ చేశారు.

# సర్పంచ్‌లకు సిఎం రేవంత్ శుభవార్త

మొదటి పేజీ తరువాయి

ప్రజలకు ఉన్నతమైన, నాణ్యమైన సేవలు అందించాలి. పార్టీలకు అతీతంగా గ్రామాలు అభివృద్ధి కావాలని నూతన సర్పంచ్‌లకు సీఎం రేవంత్ సూచించారు. నూతన సంవత్సరంలో గ్రామాలకు ప్రత్యేక అభివృద్ధి నిధులు మంజూరు చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. పంచాయతీలకు యథావిధిగా వచ్చే నిధులు కాకుండా చిన్న గ్రామాలకు రూ.5లక్షలు, పెద్ద గ్రామాలకు రూ.10లక్షలు చొప్పున ముఖ్యమంత్రి నిధి నుంచి ప్రత్యేక అభివృద్ధి నిధులు కేటాయిస్తామని ప్రకటించారు. ఎన్నికల సందర్భంగా ఇచ్చిన మాట నిలబెట్టు కునేందుకు గ్రామాల్లో సదుపాయాల కోసం ప్రణాళికలు సిద్ధం చేయాలని సర్పంచ్‌లకు సూచించారు.

గ్రామాల్లో దీర్ఘకాలిక సమస్యల పరిష్కారానికి ప్రత్యేక అభివృద్ధి నిధులు ఉపయోగించాలన్నారు.కొడంగల్ నియోజకవర్గాన్ని దేశానికే ఆదర్శంగా తీర్చిదిద్దుతాం. ప్రతి గ్రామం, తండాకు రోడ్లు పూర్తి చేస్తాం. గుడి, బడి, తాగునీరు, పేదలకు ఇళ్లు, రేషన్ కార్డులు అందిస్తాం. నిరుద్యోగుల కోసం ఇండస్ట్రియల్ పార్కును అభివృద్ధి చేస్తాం. నూతనంగా ఎన్నికైన సర్పంచ్‌లు.. గ్రామాల్లో ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకునేలా ప్రజా సేవ చేయాలి. దేశ పునాదులు గ్రామాల్లో ఉన్నాయని గాంధీజీ చెప్పారు. గ్రామాలు అభివృద్ధి చెందినప్పుడే దేశం అభివృద్ధి చెందుతుంది. పేదలకు పథకాలు చేరినప్పుడే నిజమైన పాలన అందుబాటులోకి వస్తుంది. కొడంగల్‌ను ఆదర్శ నియోజకవర్గంగా నిలబెట్టిన నాయకులను అభినందిస్తున్నా. ఇక్కడి సమస్యల పరిష్కారానికి మా సోదరుడు తిరుపతిరెడ్డిని అందుబాటులో ఉంచా. ఎన్నికలు ముగిశాయి.. ఇక ఎలాంటి రాజకీయాలు లేవు. ఎన్నికల్లో పోటీ చేసినప్పుడే పార్టీలు, పంథాలు ఉండాలి. రాష్ట్రానికి నాయకత్వ వహిస్తున్న మనం అందరినీ కలుపుకొని పోదాం అని అన్నారు. నియోజకవర్గంలోని గ్రామాలు, తండాల్లో ఎలాంటి సమస్యలు ఉండకూడదని సీఎం అన్నారు. కార్యక్రమంలో మంత్రి వాకిటి శ్రీహరి, స్థానిక ఎమ్మెల్యేలు, అధికారులు పాల్గొన్నారు.

# ఇప్పటం గ్రామంలో పర్యటించిన పవన్ కళ్యాణ్

మొదటి పేజీ తరువాయి

ఆపై వృద్ధురాలికి కొత్త బట్టలు ఇవ్వడంతో పాటు రూ.50 వేల నగదు, వికలాంగుడైన ఆమె మనవడికి లక్ష రూపాయలను డిప్యూటీ సీఎం అందజేశారు. అంతే కాకుండా పవన్ కళ్యాణ్ తన ఎమ్మెల్యే జీతం నుంచి రూ.5 వేలు ప్రతినెల పెన్షన్ రూపంలో వృద్ధురాలికి ఇస్తామని హామీ ఇచ్చారు. అలాగే అనారోగ్యంతో బాధపడుతున్న ఇండ్ల నాగేశ్వరమ్మ కుమారుడు కోసం రూ.3 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్‌ను అందజేశారు. భవిష్యత్తులో అండగా ఉంటామని వృద్ధురాలికి హామీ ఇచ్చారు. ఎప్పుడు ఎలాంటి సహాయం కావాలన్నా పార్టీ ఆఫీస్‌కు రావాలని ఇండ్ల నాగేశ్వరమ్మకు పవన్ కళ్యాణ్ చెప్పారు. పవన్ రాకతో నాగేశ్వరమ్మ సంతోషం వ్యక్తం చేసింది. గత వైసీపీ హయాంలో రోడ్డు విస్తరణ పేరుతో ఇప్పటంలో జనసేన కార్యకర్తల ఇళ్లను కూల్చివేసిన విషయం తెలిసిందే. జనసేన ఆవిర్భావ సభకు భూములు ఇచ్చారనే కక్షతోనే ఇళ్లను కూల్చేశారనే ఆరోపణలు ఉన్నాయి. విషయం తెలిసిన వెంటనే అప్పట్లో గ్రామంలో పర్యటించిన పవన్.. బాధితులకు అండగా నిలిచారు. ఈ క్రమంలో వృద్ధురాలు ఇండ్ల నాగేశ్వరమ్మ కూడా పవన్‌ను కలిశారు. ఎన్నికల్లో గెలిచాక తమ గ్రామానికి రావాలని పవన్‌ను వృద్ధురాలు కోరారు. ఆమెకు ఇచ్చిన మాట ప్రకారం బుధవారం పవన్ ఇప్పటం గ్రామంలో పర్యటించి వృద్ధురాలిని పరామర్శించడంతో పాటు ఆమెకు ఆర్థిక సాయాన్ని అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు

# ఫోన్ ట్యాపింగ్ కేసు.. సిట్ చేతికి కీలక పెన్ డ్రైవ్

మొదటి పేజీ తరువాయి

మాజీ ఎస్ఐబీ చీఫ్ ప్రభాకర్ రావు విధుల్లో ఉన్న సమయంలోనే ఈ పెన్ డ్రైవ్‌లో ఫోన్ టాపింగ్‌కు సంబంధించిన.. కీలక సమాచారం స్టోర్ చేసినట్లు అధికారులు గుర్తించారు. ఈ పెన్ డ్రైవ్‌లో వందల సంఖ్యలో ఫోన్ నంబర్లు నమోదై ఉన్నట్లు తేలింది. వీటిలో రాజకీయ నేతలు, ప్రముఖ జర్నలిస్టులు, హైకోర్టుకు చెందిన ఓ న్యాయమూర్తి ప్రొఫైల్ వివరాలు కూడా ఉన్నట్టు ప్రాథమికంగా గుర్తించారు. దీంతో, మరిన్ని వివరాలు సేకరించే పనిలో అధికారులు ఉన్నట్టు తెలిసింది.

ప్రస్తుతం ఈ పెన్ డ్రైవ్‌లోని డేటాను ప్రభాకర్ రావు ముందుంచి ఉంచి ప్రశ్నలు సంధిస్తున్నారు. ఇక, ట్యాపింగ్‌కు గురైన ఫోన్ నెంబర్లను గుర్తించడంలో ఈ డిజిటల్ ఆధారమే కీలకంగా మారిందని సిట్ భావిస్తోంది. ప్రభాకర్ రావు బృందం చాలా వరకు ఆధారాలను ధ్వంసం చేసినప్పటికీ, ఈ ప్రెన్ డ్రైవ్ దొరకడం కేసులో కీలక ఆధారంగా మారింది. ఈ కేసును నిరూపించేందుకు పెన్ ప్రధాన ఆధారంగా ఉందని అధికారులు చెబుతున్నారు.

# నిజామాబాద్‌లో అత్యధికసర్పంచ్‌ల గెలుపు

మొదటి పేజీ తరువాయి

కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తోందని వ్యాఖ్యానించారు. రైతులకు అవసరమైన విద్యుత్తు అందించేందుకు సబ్‌స్టేషన్లు ఏర్పాటు చేస్తున్నామని పేర్కొన్నారు. రైతులు సాగు చేసిన పంటలకు అవసరమైన నీరు అందించాలంటే విద్యుత్తు ఎంతో అవసరమని వివరించారు. ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్‌ను ప్రజలు ఆశీర్వదించారని పేర్కొన్నారు. కాంగ్రెస్‌కు ప్రజల్లో వస్తున్న ఆదరణను చూసి ఓర్వలేక ఫామ్‌హౌస్‌లో కూర్చున్న కేసీఆర్ బయటకు వచ్చి విమర్శిస్తున్నారని ఫైర్ అయ్యారు. అసెంబ్లీకి రాని ప్రతిపక్ష నేత నేడు మాయమాటలు చెబుతున్నారని ఎద్దేవా చేశారు. కేసీఆర్ అసెంబ్లీకి వచ్చే దమ్ముందా అని సవాల్ విసిరారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా తాము సత్తా చూపిస్తామని ధీమా వ్యక్తం చేశారు. అన్నదాతల సంక్షేమం కోసం రైతు రుణమాఫీ, రైతు భరోసా, బీమా పథకం అమలు చేస్తున్నామని మహేశ్ గౌడ్ పేర్కొన్నారు.

# పరుగెత్తుతుండగా గుచ్చుకున్న పెన్సిల్

మొదటి పేజీ తరువాయి

బుధవారం మధ్యాహ్నం పాఠశాల విరామ సమయంలో మూత్రశాలకు వెళ్లి తిరిగి పరుగెత్తుకుంటూ తరగతి గదికి వస్తుండగా.. అదుపు తప్పి కింద పడిపోయాడు. అదే సమయంలో చిన్నారి చేతిలో ఉన్న పెన్సిల్ గొంతులో గుచ్చుకుంది. దీంతో తీవ్ర రక్తస్రావం కావడంతో 108 వాహనంలో కూసుమంచి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అప్పటికే విద్యార్థి మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. చిన్నారి మృతితో కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటాయి. గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి.

# సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పారు

మొదటి పేజీ తరువాయి

పంచాయతీ ఎన్నికల్లో గెలిచిన నర్సపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ సర్పంచ్‌లు, వార్డు మెంబర్‌ల సన్మాన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా గెలిచిన వారికి శుభాకాంక్షలు, అభినందనలు తెలియజేశారు. రేవంత్‌రెడ్డిని ఏకిపారేశారు. 'సర్పంచ్ ఎన్నికల్లో గెలిచిన వారికి నా పక్షాన, బీఆర్ఎస్ పార్టీ పక్షాన హృదయపూర్వక శు భాకాంక్షలు, అభినందనలు. ఈ గెలుపు మామూలు గెలుపు కాదు, అద్భుతమైన గెలుపు. ఓటమి

భయంతో రేవంత్‌రెడ్డి కాలికి బలపం కట్టుకుని తిరిగినా ఫలితం దక్కలేదు. సాధారణంగా పంచాయతీ ఎన్నికల్లో ముఖ్యమంత్రి ప్రచారం చేయరు. కానీ ఓడిపోతామనే భయంతో రేవంత్‌రెడ్డి ఊరూరు తిరిగిండు. 'అందిరికీ బతుకమ్మ చీరలు ఇచ్చిన, ఆ చీరలు కట్టుకుని వచ్చి కాంగ్రెపోళ్లకు ఓటేయాలె' చిల్లర మాటలు మాట్లాడిండు. అయినా కూడా కాంగ్రెస్ పార్టీ భంగపడింది. సాధారణంగా పంచాయతీ ఎన్నికల్లో అధికార పార్టీకి 90 శాతం, వీలైతే 100 శాతం విజయాలు దక్కాలి. కానీ కాంగ్రెస్‌కు 64 శాతం ఫలితాలే వచ్చాయి. కాంగ్రెస్ 6 వేల సర్పంచ్ పదవులు గెలిస్తే, బీఆర్ఎస్ 4 వేల సర్పంచ్ పదవులు గెలుచుకుంది' అన్నారు.

'బీఆర్ఎస్ హయాంల 32 జిల్లాపరిషత్‌లు మనమే గెలిచినం. 10 డీసీసీబీలు, 10 డీసీఎంఎస్‌లు ఉంటే వంద శాతం మనమే గెలిచినం. సర్పంచ్ ఎన్నికల్లో 80 నుంచి 90 శాతం మనమే గెలిచినం. కానీ ఇప్పుడు సీన్ రివర్స్ అయ్యింది. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నా 35 నుంచి 40 శాతం బీఆర్ఎస్ సర్పంచ్‌లను గెలిపించిండ్రు ప్రజలు. కాంగ్రెసోళ్లు పైసలు పంచి, సారా పంచి, గూండాగురి చేసినా గూడా బీఆర్ఎస్ పార్టీ నుంచి 4 వేల మంది సర్పంచ్‌లుగా గెలువడం మామూలు విషయం కాదు. రేవంత్‌రెడ్డి బీఆర్ఎస్ పార్టీ లేదు సచ్చిపోయింది అంటడు. కానీ నిద్రల గూడా బీఆర్ఎస్ పార్టీ గురించే కలువరిస్తడు. బీఆర్ఎస్ పార్టీ పేరు తీయకుండా, కేసీఆర్ పేరు తీయకుండా ఎప్పుడన్న మాట్లడుతడా రేవంత్‌రెడ్డి..? మల్ల మిాదికెళ్లి మేకపోతు గాంభీర్యం. ఓసారి రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. ఇగ బీఆర్ఎస్ పని అయిపోయింది. ఇక నుంచి ఆ పార్టీ విత్తనం కూడా మొలకెత్తనియ్యను అని శపథం చేసిండు. కానీ ఇప్పుడు రేవంత్‌రెడ్డి గుండెల నుంచి 4 వేల మంది బీఆర్ఎస్ సర్పంచులు మొలకెత్తిండ్రు' అని వ్యాఖ్యానించారు. 'నీకు దమ్ముంటే ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు పెట్టు. కారు గుర్తులేని సర్పంచ్ ఎన్నికలల్లనే 4 వేల మంది గెలిచిండ్రు. ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు పెడితే అండ్ల కారు గుర్తు ఉంటది. కారు గుర్తు అంటే కేసీఆర్ గుర్తు. జనం కారు గుర్తు మీద ఓట్లు గుద్దిగుద్ది సంపుతరు నిన్ను ఏమనుకుంటున్నవో. కారు గుర్తు ఉండే ఎన్నికలు పెట్టాలంటే కాంగ్రెస్ పార్టీకి భయం పట్టుకుంది. ఎన్నికలంటేనే రేవంత్‌రెడ్డి గడగడ వణుకుతున్నడు' అని హరీశ్‌రావు ఎద్దేవా చేశారు.

# గుజరాత్ నుంచి తీసుకు వచ్చి పిల్లల విక్రయం

మొదటి పేజీ తరువాయి

దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి పిల్లలను తెచ్చి అమ్ముతున్న ముఠా గుట్టును పోలీసులు రట్టు చేశారు. హైదరాబాద్‌లో దాదాపు 15 మంది పిల్లలను అమ్మిన ముఠాను సైబరాబాద్ ఎస్వోటీ పోలీసులు పట్టుకున్నారు. పక్కా ప్రణాళికతో శిశువులను విక్రయిస్తున్న 12 మందిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వీరంతా నగరంలోని ఎనిమిది ఆస్పత్రులకు ఏజెంట్లగా పనిచేస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. ఈ ముఠా నుంచి ఇద్దరు బాలలను ఎస్వోటీ పోలీసులు కాపాడారు. అంతే కాకుండా ఒక్కొక్క శిశు వు అమ్మకం వెనకాల 15 లక్షల రూపాయల లావాదేవీలు జరిగినట్లు పోలీసుల విచారణలో బయటపడింది.

# రాజన్న సిరిసిల్ల జిల్లాలో చిరుత సంచారం

## అప్రమత్తంగా ఉండాలని అధికారుల హెచ్చరిక

తెలంగాణ రాష్ట్రంలోని పలు జిల్లాల్లో చిరుతల సంచారం తీవ్ర కలకలం రేపుతోంది. ప్రధానంగా కామారెడ్డి, మెదక్, మహబూబ్‌నగర్, నల్గొండ జిల్లాల్లోని కొన్ని గ్రామాల్లో తరచుగా చిరుత సంచరిస్తుండంతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. చిరుత సంచిరిస్తున్న గ్రామాల్లో వ్యవసాయ క్షేత్రాల్లోకి వెళ్లాలన్నా, రాత్రుళ్లు ఇళ్లలో నుంచి బయటకు వెళ్లాలంటేనే స్థానిక ప్రజలు బెంబేలెత్తిపోతున్నారు. చిరుత ఎప్పుడు, ఎక్కడి నుంచి వస్తుందో తెలియక ప్రాణాలు అరచేతుల్లో పెట్టుకున్న బిక్కుబిక్కుమంటూ ప్రజలు గడుపుతున్నారు. తాజాగా రాజన్న సిరిసిల్ల జిల్లాలో చిరుత సంచారంతో ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు. జిల్లాలోని రుద్రంగి మండల కేంద్రంలోని శ్రీ బుగ్గ రాజరాజేశ్వర స్వామి ఆలయ పరిసర ప్రాంతాల్లో చిరుత సంచరిస్తున్నట్లు గ్రామస్తులు గుర్తించారు. రాత్రి ఓ బండపై ఉన్న చిరుతను అటువైపు వెళ్తున్న కొందరు సెల్‌ఫోన్‌లో చిత్రీకరించారు. గ్రామంలో చిరుత కనబడినట్లు గ్రామస్తులు చెబుతున్నారు. రుద్రంగి, మద్రిమడ్ల, మనాల ప్రాంతంలో చిరుతలు ఉన్నట్లు ఫారెస్ట్ అధికారులు ధృవీకరించారు. ఈ క్రమంలో ప్రజలు జాగ్రత్తగా ఉండాలని అధికారులు హెచ్చరికలు జారీ చేశారు. వీలైనంత తొందరగా చిరుతను బంధించేందుకు ప్రయత్నిస్తున్నట్లు అటవీ శాఖ అధికారులు తెలిపారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఎక్కడైనా కనిపిస్తే వెంటనే సమాచారం ఇవ్వాలన్నారు. ఒంటరిగా వెళ్లరాదన్నారు.

# మహిళపై లైంగిక వేధింపుల కేసు

**మాజీ ఎమ్మెల్యే పీటీ కుంజు ముహమ్మద్ అరెస్ట్**

మలయాళ చిత్ర దర్శకుడు, మాజీ ఎమ్మెల్యే పీటీ కుంజు ముహమ్మద్ అరెస్ట్ అయ్యారు. మహిళపై లైంగిక వేధింపుల కేసులో ఆయన్ని అరెస్ట్ చేసినట్లు పోలీసులు బుధవారం తెలిపారు . అయితే, కాసేపటికే అతను బెయిల్‌పై విడుదలైనట్లు చెప్పారు. ఇటీవలే జరిగిన ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్ ఆఫ్ కేరళ కోసం మలయాళ చిత్రాలను ఎంపిక చేసే ప్రక్రియ కోసం కుంజు ఓ హోటల్‌లో బస చేశారు. ఆ సమయంలో ఓ మహిళను కుంజు లైంగిక వేధింపులకు గురి చేసినట్లు ఆరోపణలు వచ్చాయి. బాధితురాలు స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ఈ విషయం వెలుగులోకి వచ్చింది. దీనిపై ఈ నెల ఆరంభంలో కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. దర్యాప్తులో భాగంగా కుంజు పోలీసుల ఎదుట విచారణకు హాజరయ్యారు. ఆ సమయంలో అతడిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అయితే, ఈ కేసులో కుంజు ఇప్పటికే కోర్టు నుంచి ముందస్తు బెయిల్ పొందడంతో.. అతన్ని విడుదల చేశారు.

# న్యూ ఇయర్ వేడుకల్లో సరదాగా గడపండి

## అతిచేస్తే విశాఖ జైలుకు వెళ్లాల్సిందే: కమిషనర్

న్యూ ఇయర్ వేడుకలకు అంతా సిద్ధం అవుతున్నారు.. 2025కి బైబై చెప్పేసి.. 2026కి గ్రాండ్‌గా వెల్‌కం చెప్పేందుకు రెడీ అవుతున్నారు.. అయితే, చట్టపరంగా న్యూ ఇయర్ ను ఎంజాయ్ చేయండి, హద్దు మీరితే విశాఖ సెంట్రల్ జైలే గతి అని మాస్ వార్నింగ్ ఇచ్చారు విశాఖ పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి.. న్యూ ఇయర్ ముసుగులో మత్తు సరఫరా చేసే ముఠాలపై ప్రత్యేక దృష్టి పెట్టామన్నారు. న్యూ ఇయర్ వేడుకలను నిర్వహణకు ముందస్తు అనుమతులు తప్పనిసరి అని.. ఈవెంట్ ఆర్గనైజర్లకు స్పష్టమైన సూచనలు ఇచ్చారు.. న్యూ ఇయర్ ముసుగులో అసాంఘిక కార్యకలాపాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరికలు జారీ చేశారు.. పార్టీల్లో మత్తు కలిగించే పదార్థాలు వాడకం నిషేధమని, కొత్త సంవత్సరం ముసుగులో నిబంధనలు అతిక్రమిస్తే జైల్లో ఊసలు లెక్కపెట్టాల్సిందే నన్నారు.. బస్సులు, రైళ్లు తనిఖీలు ముమ్మరంగా చేస్తున్నామని, ఇతర రాష్ట్రాల నుండి గంజాయి, డ్రగ్స్ రవాణా, సరఫరాపై ప్రత్యేక నిఘా పెడుతున్నామన్నారు. న్యూ ఇయర్ మాటునా ఎవరైనా మాదక ద్రవ్యాలు విక్రయించిన, సేవించిన వారందరిపై చట్టపరమైన చర్యలు తప్పవని విశాఖ పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి హెచ్చరించారు..

# యాప్ సక్సెస్ అయ్యిందన్న మరునాడే వెతలు

- చల్లటి చలిలో యూరియా కోసం క్యూలు
- నర్సింహులు పేట మండలంలో రైతులకు కష్టాలు

యూరియా యాప్ సక్సెస్ అని ప్రకటించుకున్న ప్రభుత్వానికి సవాల్ విసిరేలా రైతులు మళ్లీ క్యూ కట్టారు. యూరియా కోసం బారులు తీరారు. ప్రయోగాత్మకంగా ప్రవేశ పెట్టిన యాప్ విజయవంతం అయ్యిందని ప్రభుత్వం ప్రకటన విడుదల చేసింది. మరునాడే రైతుల అగచాట్లు కనిపించాయి. యాసంగి పంటల సీజన్ ప్రారంభం కావడంతో యూరియా కోసం రైతులు అగచాట్లు పడుతున్నారు. మొక్కజొన్న, వరి పంట సాగుతో పాటు పలు పంటలకు యూరియా అవసరం ఉండడంతో బారులు తీరారు. గత కొన్ని రోజులుగా యూరియా నిల్వలు లేకపోవడం, ప్రభుత్వం ప్రత్యేక యాప్ ద్వారా యూరియా తీసుకోవాలని ఇటీవల గ్రామాల్లో అవగాహన సదస్సులు నిర్వహించారు. యాప్‌తో పంపిణీ ఇప్పుడు లేదనడంతో బుధవారం నర్సింహులు పేట మండలంలోని పలు గ్రామాలకు చెందిన పీఏసీఎస్ కార్యాలయాలకు 1150 బస్తాలు యూరియా వచ్చాయి. విషయం తెలుసుకున్న 500 మందికి పైగా రైతులు చలికి వణుకుతూ యూరియా కోసం బారులు తీరారు. క్యూలైన్ల వద్ద తోపుతాట జరగడంతో పలువురు రైతులు కిందపడ్డారు. విషయం తెలుసుకున్న ఎస్సై మాలోతు సురేష్ ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటు చేసి తోపులాట జరగకుండా ప్రత్యేక క్యూలైన్ ఏర్పాటు చేశారు. ఒక్కో రైతుకు పంటల ఆధారంగా యూరియాను పంపిణీ చేశారు. కొంతమందికి యూరియా రాకపోవడంతో నిరాశతో వెనుదిరిగారు.

# ఇస్రో ప్రయోగంతో బలమైన పునాదులు

## అంతరిక్షంలో ప్రపంచసహకారంతో ముందుడుగు

## ఇస్రోకు ప్రధాని మోడీ అభినందనలు..

## చంద్రబాబు, లోకేశ్ అభినందనల

శ్రీహరికోటలోని సతీష్ ధవన్ స్పేస్ సెంటర్ నుంచి బుధవారం ప్రయోగించిన బాహుబి రాకెట్ ఎల్‌వీఎం3- ఎం6 ప్రయోగం విజయవంతమైంది. అమెరికాకు చెందిన అధునాతన కమ్యూనికేషన్ ఉపగ్రహం బ్లూ బర్డ్ బ్లాక్ 2 ను ఇస్రో విజయవంతంగా కక్ష్యలోకి ప్రవేశ పెట్టింది. ఈ ప్రయోగం విజయవంతం కావడంపై దేశంలోని పలువురు ప్రముఖులు స్పందించారు. ప్రధాని నరేంద్ర మోదీ, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రాబబు నాయుడు, విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ తమ ఎక్స్ ఖాతాల వేదికగా వేర్వేరుగా స్పందించారు. ప్రధాని మోదీ స్పందిస్తూ.. భారతదేశ యువత శక్తితో.. మన అంతరిక్ష రంగం మరింత అభివృద్ధి చెందుతోందని విశ్వాసం వ్యక్తం చేశారు. ఇది ప్రభావ వంతంగా మారుతోందని ఆయన ఆకాంక్షించారు. ఎల్‌వీఎమ్ 3 నమ్మకమైన హెవీ లిఫ్ట్ పనితీరును కనబరుస్తుందన్నారు. గగన్‌యాన్ వంటి భవిష్యత్ మిషన్ల కోసం బలమైన పునాదులు వేస్తున్నామని తెలిపారు. అలాగే వాణిజ్య ప్రయోగ సేవలను సైతం విస్తరిస్తున్నామని పేర్కొన్నారు. ప్రపంచ భాగస్వామ్యంతో ముందుకు వెళు _న్నామని చెప్పారు. ఇది భవిష్యత్తు తరాల సామర్థ్యంతోపాటు స్వావలంబను మరింత బలోపేతం చేస్తుందని ప్రధాని మోదీ ధీమా వ్యక్తం చేశారు. శ్రీహరికోట నుంచి ఎల్‌వీఎమ్3- ఎమ్6ను బుధవారం ఇస్రో విజయవంతంగా ప్రయోగించింది. ఈ సందర్భంగా ఇస్రో బృందానికి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శుభాకాంక్షలు తెలిపారు. యూఎస్ కమ్యూనికేషన్ ఉపగ్రహం బ్లూబర్డ్ బ్లాక్ 2 మోసుకెళ్లి.. అందుకు నిర్దేశిరచిన కక్ష్యలో ఈ ఉపగ్రహం ఉంచిందన్నారు. భారత్ నేలపై నుంచి ఇప్పటి వరకు అత్యంత బరువైన ఉపగ్రహాన్ని ప్రయోగించ లేదని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. తాజాగా ఈ ఉపగ్రహాన్ని ప్రయోగించడం ద్వారా మన దేశ వాణిజ్య అంతరిక్ష సామర్థ్యం, ప్రపంచ ప్రయోగ భాగస్వామిగా దాని స్థానాన్ని మరింత బలోపేతం చేస్తుందని తెలిపారు. ఈ అద్భుతమైన మిషన్ విజయానికి దోహదపడిన శాస్త్రవేత్తలు, ఇంజనీర్లకు ఇలా ప్రతి ఒక్కరికీ సీఎం చంద్రబాబు శుభాకాంక్షలు తెలిపారు.బాహుబలి రాకెట్ అని పిలువబడే ఎల్‌వీఎమ్3 - ఎమ్ రాకెట్‌ను శ్రీహరికోట నుంచి ఈ రోజు విజయవంతంగా ప్రయోగించినందుకు భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో)లోని శాస్త్రవేత్తలు, సిబ్బందికి రాష్ట్ర ఐటీ విద్య శాఖ మంత్రి లోకేశ్ హృదయపూర్వక అభినందనలు తెలిపారు. భారతదేశ వాణిజ్య ప్రయోగ సామర్థ్యాలను ప్రపంచం ఎదుట ప్రదర్శించడానికి ఇది ఒక ముఖ్యమైన అడుగుగా ఆయన అభివర్ణించారు. రానున్న రోజుల్లో ఇస్రో మరిన్ని విజయాలు సాధించుకోవాలని కోరుకుంటున్నట్లు మంత్రి లోకేశ్ ఆకాంక్షించారు.

# సృష్టి తరహాలో మరో మోసం బట్టబయలు

## పిల్లలను విక్రయిస్తున్న ముఠా గుట్టురట్టు

**12మంది ముఠా సభ్యుల అరెస్ట్**

తాజాగా భాగ్యనగరంలో మరో సృష్టి కేసు వెలుగులోకి వచ్చింది. పసి పిల్లలను అమ్ముతున్న ముఠాను పోలీసులు పట్టుకున్నారు. పిల్లల విక్రయానికి లక్షల్లో లావాదేవీలు జరిగినట్లు పోలీసులు గుర్తించారు. గతంలో సరోగసి పేరుతో దంపతుల నుంచి లక్షల్లో వసూలు చేసి, పిల్లలను అక్రమంగా విక్రయించిన సృష్టి కేసు రాష్ట్రంలో ఎంతటి సంచలనాన్ని సృష్టించిందో అందరికీ తెలిసిందే. ఇప్పుడు అదే తరహాలో పసిపిల్లలను తెచ్చి అంటగట్టడం ద్వారా లక్షల్లో దోచుకున్న ముఠా గుట్టురట్టయ్యింది. దాదాపు 12 మంది ముఠా సభ్యులను అరెస్ట్ చేసిన పోలీసులు.. వారి బారి నుంచి పిల్లలను రక్షించారు. వివరాల్లోకి వెళితే.. దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి పిల్లలను తెచ్చి అమ్ముతున్న ముఠా గుట్టును పోలీసులు రట్టు చేశారు. హైదరాబాద్‌లో దాదాపు 15 మంది పిల్లలను అమ్మిన ముఠాను సైబరాబాద్ ఎస్వోటీ పోలీసులు పట్టుకున్నారు. పక్కా ప్రణాళికతో శిశువులను విక్రయిస్తున్న 12 మందిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వీరంతా నగరంలోని ఎనిమిది ఆస్పత్రులకు ఏజెంట్లగా పని చేస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. ఈ ముఠా నుంచి ఇద్దరు బాలలను ఎస్వోటీ పోలీసులు కాపాడారు. అంతే కాకుండా ఒక్కొక్క శిశువు అమ్మకం వెనకాల 15 లక్షల రూపాయల లావాదేవీలు జరిగినట్లు
పోలీసుల విచారణలో బయటపడింది.

## క్రైస్తవులందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు

» మేడ్చల్ కాంగ్రెస్ నాయకులు,మాజీ కౌన్సిలర్ కౌడే మహేష్ కురుమ



**కరుణాకర్ మల్లిగారి, కరపత్రం ప్రతినిధి**
ప్రేమ,దయ,శాంతి మార్గాలను చూపిన క్రీస్తు బోధనలు విశ్వమానవాళికి సదా ఆచరణీయమని,క్రీస్తు జన్మదినం యావత్ మానవజాతికి సంతోషకరమైన రోజని, క్రిస్మస్ రోజున ఆనందోత్సాహాల మధ్య కౌడే మహేష్ శుభాకాంక్షలు అందించారు.

తెలంగాణ రాష్ట్రం మేడ్చల్ మల్కాజ్ జిల్లా,గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్,ఉమ్మడి మేడ్చల్ మండల,మేడ్చల్ మున్సిపాలిటీ,మేడ్చల్ పట్టణ ప్రజా ప్రతినిధులకు,అధికారులకు,అనధికారులకు,పురప్రముఖులకు,నాయకులకు,కార్యకర్తలకు,ప్రింట్ మీడియా,ఎలక్ట్రానిక్ మీడియా,పోలీస్ సిబ్బంది,మున్సిపల్ సిబ్బంది,కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులకు,ప్రజలందరికీ,మిత్రులకు,శ్రేయోభిలాషులకు,క్రైస్తవ సోదర,సోదరీమణులందరికీ మాజీ కౌన్సిలర్ కౌడే మహేష్ కురుమ క్రిస్మస్ పర్వదిన శుభాకాంక్షలు తెలియజేసారు.

## ఉపాధ్యాయుల సమస్యలకు పరిష్కారమెప్పుడో ?

» టీఆర్టీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గంగుల రణధీర్



**కొండబత్తిని అమర్ నాథ్, కరపత్రం ప్రతినిధి**
తమది ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల పక్షపాత, సంక్షేమ ప్రభుత్వం అని చెబుతూనే సమస్యల పరిష్కారంలో ఏమాత్రం చొరవచూపడం లేదని తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్ (టీఆర్టీఎఫ్) రాష్ట్ర కౌన్సిల్ లో నూతనంగా ఏకగ్రీవంగా ఎన్నికైన గంగుల రణధీర్ ధ్వజమెత్తారు. ఈ సందర్భంగా బుధవారం ఆయన మాట్లాడుతూ..సీపిఎస్ రద్దు కాలేదని,
పీఆర్సీ ఊసే ఎత్తడం లేదని అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం 03 డీఏల పెండింగ్ లు మొండిచేయి చూపి దిగిపోతే, ఈ ప్రభుత్వం ఈ జనవరితో 04 డీఏలను పెండింగ్ లో పెట్టిందన్నారు. 317 జీవో బాధితులందరికీ సరైన న్యాయం జరగలేదన్నారు. బీఈడీ టీచర్స్ కు పిఎస్ హెచ్ఎం ప్రమోషన్లు ఇవ్వకపోవడం వల్ల 25 సంవత్సరాల సీనియర్ ఉపాధ్యాయులకు తీవ్రనష్టం వాటిల్లందని వాపోయారు.
ఉపాధ్యాయ సంఘాలతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి పరిష్కార దిశగా చొరవ చూపాలని ప్రభుత్వ పాఠశాలల విద్యాభివృద్ధి కాంక్షించే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరారు.

## న్యాయవాదులు సుతారి శ్రీనివాస్, మరిపెల్లి గంగాధర్ లకు సత్కారాలు



**కొండబత్తిని అమర్ నాథ్, కరపత్రం ప్రతినిధి**
కోరుట్ల బార్ అసోసియేషన్ న్యాయవాదులు సుతారి శ్రీనివాస్ కేంద్ర ప్రభుత్వ న్యాయ సలహాదారుగా (అడిషనల్ స్టాండింగ్ కౌన్సిల్) గా, ఇండియన్ లీగల్ ప్రొఫెషనల్ అసోసియేషన్ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ మరిపెల్లి గంగాధర్ లను శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల బార్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ కస్తూరి రమేష్, కోశాధికారి చింతకింది ప్రేమ్ కుమార్, ఏజీపీ గోనె రాజేష్ కన్నా, సీనియర్ న్యాయవాదులు గంగుల రాంగోపాల్, తోట ఆంజనేయులు, బొడ్డు నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన సర్పంచ్ లకు ఘన సన్మానం, అభివృద్ధికి హామీ



**గాజెంగి మహేశ్వర్, కరపత్రం ప్రతినిధి**
నూతన సర్పంచ్ లకు ఘన సన్మానం, అభివృద్ధికి హామీ జగిత్యాల జిల్లా మల్లాపూర్ మండలం రేగుంట గ్రామ నూతన సర్పంచ్ తీట్ల లహరి-రాజేష్, ఉప సర్పంచ్ గనవేని నందిని-మల్లేష్ లను పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ లహరి పాఠశాలల అభివృద్ధికి, సమస్యల పరిష్కారానికి సహకారం అందిస్తామని తెలిపారు. ఉపాధ్యాయ బృందానికి, విద్యార్థులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## పారిశుద్ధ్య కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిన

» పైడిమడుగు సర్పంచ్ కు ప్రశంసలు



**కొండబత్తిని అమర్ నాథ్, కరపత్రం ప్రతినిధి**
జగిత్యాల జిల్లా, కోరుట్ల మండలం పైడిమడుగు గ్రామంలో జరిగిన పారిశుద్ధ్య కార్యక్రమాల్లో సర్పంచ్ స్వయంగా ట్రాక్టర్ నడుపుతూ గ్రామ శుభ్రతకు బుధవారం శ్రీకారం చుట్టారు. ఆదేశాలకు పరిమితం కాకుండా ఆచరణలో చూపిన ఈ చర్య గ్రామస్తుల ప్రశంసలు అందుకుంది. బాధ్యతాయుత పాలనకు నిదర్శనంగా నిలిచిన ఈ సంఘటన, శుభ్రమైన గ్రామాన్ని లక్ష్యంగా చేసుకుంది.

# చంద్రబాబును విమర్శించి బిఆర్ఎస్ లాభపడలేదు

» మానుక ప్రవీణ్ కుమార్ విమర్శ



**కొండబత్తిని అమర్ నాథ్, కరపత్రం ప్రతినిధి**
ఏపీ ముఖ్యమంత్రి టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు గారిపై విష ప్రచారం మానుకోవాలని, రాజకీయ లబ్ధి కోసం ప్రతిసారి తెలుగుదేశంను విమర్శిస్తే ప్రతి విమర్శ ఎదుర్కోవాల్సి ఉంటుందని తెలుగుదేశం పార్టీ కోరుట్ల ఇన్చార్జ్ ప్రవీణ్ కుమార్ నిన్న జరిగిన ఒక సమావేశంలో మాజీ సీఎం కేసీఆర్ ని హెచ్చరించారు.

తెలంగాణ రాష్ట్రంలో పది సంవత్సరాలు అధికారంలో ఉండి ప్రజలకు ఏం చేశావో చెప్పుకోలేని పరిస్థితుల్లో ఉన్న బిఆర్ఎస్ ప్రతిసారి రాజకీయ లబ్ధి కోసం టిడిపిని విమర్శించడం వల్ల ఫలితం శూన్యమని ప్రవీణ్ కుమార్ అన్నారు.

తెలంగాణ అభివృద్ధికి చంద్రబాబు కృషి లోకానికి తెలుసని, ముఖ్యంగా హైదరాబాదును ఎంతో అభివృద్ధి చేసిన ఘనత టిడిపి గవర్నమెంట్ దే అని గుర్తు పెట్టుకోవాలని అన్నారు.

ఉమ్మడి రాష్ట్రంలో టిడిపి ప్రభుత్వంలో చంద్రబాబు నాయుడు గారి ఆధ్వర్యంలో హైదరాబాదుకి శంషాబాద్ విమానాశ్రయం,ఎన్నో ఫ్లైఓవర్ బ్రిడ్జిలు,ఎన్నో సాఫ్ట్వేర్ స్టార్ట్ అప్ కంపెనీలు,బిజినెస్ స్కూల్స్ లాంటి ఎన్నో అభివృద్ధి పనులు చేసి హైదరాబాద్ నగరాన్ని ప్రపంచ పటంలో మెచ్చుకోదగ్గ నగరంగా తీర్చిదిద్దిన ఘనత మన చంద్రబాబు నాయుడు గారిది అని అన్నారు.

అలాగే ఎన్నో లక్షల మందికి ఉపాధి హామీ కల్పించి, జన్మభూమి కార్యక్రమం చేపట్టి మహిళలను చైతన్యవంతులను చేసిన ఘనత, బిసి,బడుగు, బలహీన వర్గాలకు ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు చేపట్టిన ఘనత తెలుగుదేశం ప్రభుత్వందేనని గుర్తుపెట్టుకోవాలని, కేసీఆర్ ఈ విషయాలను విస్మరించలేరని అన్నారు.

**- అధికార దాహంతో తెలంగాణను అప్పుల ఊబిలోకి నెట్టిన వ్యక్తి కెసిఆర్ అని,అలాగే టిడిపి పార్టీ పెట్టిన భిక్షతో ముఖ్యమంత్రి స్థాయికి ఎదిగిన విషయం మర్చిపోవద్దని ప్రవీణ్ కుమార్ కేసీఆర్ కు గతాన్ని గుర్తు చేస్తున్నానని ప్రవీణ్ అన్నారు**

తెలంగాణ రాష్ట్రంలో మొన్న జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికలలో చాలా చోట్ల ప్రజలు టిడిపిని గెలిపించడంతో కేసీఆర్ జీర్ణించుకోలేక పోతున్నాడని ప్రవీణ్ కుమార్ విమర్శించారు.

ఈ సమావేశంలో టిడిపి నాయకులు ఎండి రఫీ ఉద్దీన్, కొక్కుల మహదేవ్, బాదం మోహన్, అభి నదీమ్ శ్రీనివాస్ అలాగే తెలుగు మహిళా నాయకురాలు కనుకుంట్ల దివ్య,జ్యోతి,వాణి, విజయలక్ష్మి, రుచిత,పద్మ, శాంతి,రాణి,తదితరులు పాల్గొన్నారు.

# కోరుట్లలో పవన్ కళ్యాణ్ చిత్రపటానికి పాలాభిషేకం

**» పాల్గొన్న కోరుట్ల నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు**



**కొండబత్తిని అమర్ నాథ్, కరపత్రం ప్రతినిధి**
కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారి సన్నిధిలో భక్తులు మరియు ఆంజనేయ స్వాముల సౌకర్యార్థం 96 గదులు, 2000 మంది స్వాముల దీక్ష విరమణ మండపం కొరకు టి.టి.డి నుండి రూ.35 కోట్ల 19 లక్షల రూపాయల నిధులు మంజూరు చేయించిన జనసేన పార్టీ అధినేత, అభినవ కృష్ణ దేవరాయ శ్రీ కొణిదెల పవన్ కళ్యాణ్ కు తెలంగాణ ప్రజల అందరి తరపున ధన్యవాదాలు తెలియజేస్తూ జనసేన నాయకులు పాలాభిషేకం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఉమ్మడి కరీంనగర్ జిల్లా జనసేన పార్టీ సీనియర్ నాయకులు, కోరుట్ల నియోజకవర్గ %రాజు% వోద్నాల రామారావు మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ గారికి ఇష్టమైన దేవుడు కొండగట్టు అంజన్నకు ఇంతటి గొప్ప అభివృద్ధి కార్యాన్ని అతి తక్కువ సమయంలో విజయవంతం చేయించడం సంతోషకరం అని అన్నారు.
తెలంగాణ ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడం కేవలం గొప్ప నాయకుడైన శ్రీ పవన్ కళ్యాణ్ గారికే సాధ్యం అని కొనియాడారు.
సనాతన ధర్మ పరిరక్షణ సమితి నాయకులు శ్రీ ప్రకాష్ మాట్లాడుతూ హిందూ దేవాలయాలను పరిరక్షించడానికి జన్మెత్తిన కలియుగ అభినవ కృష్ణ దేవరాయలు అని కొనియాడారు.

**» ఈ సందర్భంగా వారు ఒక సందేశాన్ని ప్రభుత్వానికి తెలియజేశారు. దేశంలో ఏ ప్రభుత్వ ఆధీనంలో లేనటువంటి చర్చిలు, మసీదులు వలె హిందూ దేవాలయాలను కూడ దేవాదాయ ధర్మాదాయ శాఖ నుండి విముక్తి కల్పించాలని డిమాండ్ చేసారు.**
ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నుండి నూతనంగా ఎన్నికైన ఈశ్వర్ నగర్ ఉప సర్పంచ్ బాసవేణి రమేష్ మాట్లాడుతూ తెలంగాణ ప్రజల అందరి తరపున మరోమారు పవన్ కళ్యాణ్ కు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేయజేశారు.
ఇంక నూతనంగా తెలంగాణ నుండి ఎన్నికైన గ్రామ పంచాయతీ అభ్యర్థులను పవన్ కళ్యాణ్ గారిని కలిసే అవకాశం ఇవ్వాలని, గ్రామ అభివృద్ధిలో భాగస్వామ్యం అయ్యే విధి విధానాలు తెలుపాలని కోరారు.
ఈ కార్యక్రమంలో గుమ్లాపూర్ వార్డు మెంబర్ సురేష్, మాచపూర్ వార్డు మెంబర్ అరవింద్, జనసైనికులు సాయికృష్ణ,విజయ్,సురేష్, శశి,కరుణాకర్,సంపత్,రంజిత్,ప్రశాంత్ ,అనిల్,అభినవ్,కళ్యాణ్,కిషోర్,సంజీవ్,గణేష్, భీమరాజ్,రిశ్వంత్,రాకేష్,రాజేశ్ తదితరులు పాల్గొన్నారు.

## క్రీస్తు బోధనలు శాంతికి మూలం

## - మాజీ ఎమ్మెల్యే విద్యాసాగర్ రావ్



**గాజెంగి మహేశ్వర్, కరపత్రం ప్రతినిధి**
కల్వకుంట్ల విద్యాసాగర్ రావు: క్రీస్తు బోధనలు శాంతికి మూలం
జగిత్యాల జిల్లా మెట్ పల్లి పట్టణంలో జరిగిన సెమీ క్రిస్మస్ వేడుకల్లో కోరుట్ల మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ, క్రీస్తు బోధనలు మానవాళి శాంతికి మూలమని, యేసుక్రీస్తు ప్రేమ, త్యాగం గొప్పవని, ఆయన బోధనలు అందరూ అనుసరించదగినవని అన్నారు. క్రైస్తవ సోదర సోదరీమణులకు ముందస్తు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సామ్యూల్ నాయక్, బొద్దూరి సతీష్ కుమార్, దయానంద్, గికంటి సామ్యూల్, ప్రభాకర్, లీయా, మెంగు జోసఫ్, గిద్యోన్, యోహాను, ప్రేమానందం పాల్గొన్నారు.

## భార్య విడాకుల నోటీసుతో మనస్తాపం

» భర్త ఆత్మహత్య



**కరుణాకర్ మల్లిగారి, కరపత్రం ప్రతినిధి**
కీసరలో భార్య విడాకుల నోటీసు పంపించడంతో మనస్తాపానికి గురైన భర్త వెంకటేశ్ (40) ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఫ్యాన్కు చీరతో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ఎదులాబాద్కు చెందిన వెంకటేశ్కు 2019లో కీసరకు చెందిన మౌనిక అలియాస్ విజయలక్ష్మితో వివాహమైంది. వీరికి సంతానం లేదు. కొంతకాలంగా గొడవలు జరుగుతున్న నేపథ్యంలో భార్య విడాకుల కోసం కోర్టు నుంచి నోటీసు పంపించింది. దీంతో తీవ్ర మనస్తాపంతో వెంకటేశ్ ఈ ఘోరానికి పాల్పడ్డాడు.

## గుప్పుమంటున్న గంజాయి

» నాచారం పరిసరాల్లో విక్రయాలు



**కరుణాకర్ మల్లిగారి, కరపత్రం ప్రతినిధి**
నాచారం పోలీస్స్టేషన్ పరిధిలోని మల్లాపూర్, నాచారం ప్రాంతాలలో గంజాయి విక్రయాలు పెరిగిపోయాయి. యువత మత్తు పదార్థాల బారిన పడి భవిష్యత్తును కోల్పోతున్నారు. బిహార్, రాజస్థాన్, జార?ండ్ రాష్ట్రాల నుంచి వలస వచ్చిన కొందరు యువకులు అక్రమ గంజాయి విక్రయాలకు పాల్పడుతున్నారు. నూతన సంవత్సరం సమీపిస్తున్న నేపథ్యంలో పోలీసుల కళ్లుగప్పి విక్రయాలు చేసేందుకు విక్రయదారులు సిద్ధమవుతున్నారు. గంజాయి సేవించిన యువకులు సైకోలుగా మారి వికృత చేష్టలతో స్థానికులను భయభ్రాంతులకు గురిచేస్తున్నారు. వాహనాలను ఇష్టారీతిన నడుపుతూ, ప్రశ్నించిన వారిపై రాళ్లతో దాడులు చేస్తున్నారు.

## ఓటిఎస్‌ను వినియోగించుకోండి కమిషనర్ ఆర్‌వీ కర్ణన్

ఆస్తిపన్ను బకాయిలపై వడ్డీ మాఫీ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కమిషనర్ ఆర్‌వీ కర్ణన్ సూచించారు. పన్ను బకాయిలపై వడ్డీని 90 శాతం మాఫీ చేస్తూ పురపాలక శాఖ వన్ టైం స్కీమ్ (ఓటీఎస్) ప్రకటించింది. ప్రభుత్వ, ప్రైవేట్ ఆస్తుల యజమానులు ఓటీఎస్‌కు అర్హులని, ఆర్థిక సంవత్సరం ముగిసే మార్చి 31వ తేదీ వరకు ఓటీఎస్ గడువు ఉందని పేర్కొన్నారు. విలీన మునిసిపాల్టీల పరిధిలోనూ మాఫీ వర్తిస్తుందని, పన్ను చెల్లింపుదారులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. బల్దియా పౌర సేవ కేంద్రాలు, బిల్ కలెక్టర్లు, మీ సేవా, ఆన్‌లైన్ మొబైల్ యాప్ ద్వారా పన్ను చెల్లించవచ్చన్నారు. కాగా, ఈ నెల 4వ తేదీన పురపాలక శాఖ ఓటీఎస్ ఉత్తర్వులు జారీ చేయగా, జీహెచ్‌ఎంసీ బయటక చెప్పకపోవడంపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి.
పౌరుల నుంచి పూర్తి పన్ను వసూలు చేసే క్రమంలోనే జీఓ విడుదలను రహస్యంగా ఉంచారా? మరేదైనా కారణం ఉందా..? అన్నది చర్చనీయాంశంగా మారింది. సోమవారం ఓటీఎస్ జీఓ బహిర్గతం కావడంతో 90 శాతం వడ్డీ మాఫీ పోను మిగిలిన పన్ను బకాయి ఆన్‌లైన్‌లో కనిపిస్తోంది.

# కులాలకు-మతాలకు అతీతంగా క్రైస్తవ సమాజానికి అండగా నిలుస్తున్న ప్రభుత్వ అధికారులు

» జమ్మికుంట తహసీల్దార్ నల్ల వెంకటరెడ్డి, మున్సిపల్ కమిషనర్ ఎండీ ఆయాజ్ సేవలు ప్రశంసనీయం







**కరపత్రం ప్రతినిధి జమ్మికుంట డిసెంబర్ 24**
కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలో కులాలు, మతాలు, వర్గాలకు అతీతంగా ప్రజలందరికీ సమానంగా సేవలు అందిస్తూ క్రైస్తవ సమాజ సంక్షేమం కోసం ప్రత్యేక చొరవ చూపుతున్న ప్రభుత్వ అధికారుల క ృషి అభినందనీయమని క్రైస్తవ సంఘ నాయకులు, పెద్దలు, దైవ సేవకులు కొనియాడారు.జమ్మికుంట తహసీల్దార్ నల్ల వెంకటరెడ్డి ఆధ్వర్యంలో, మున్సిపల్ కమిషనర్ ఎండీ ఆయాజ్ (మహమ్మద్ ఆయాజ్) సహకారంతో క్రైస్తవ సోదర సోదరీమణుల కోసం విందు కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం ఆనందదాయకమైన విషయమని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రభుత్వం క్రైస్తవ సమాజానికి ఎంతగానో అండగా ఉందని మరోసారి నిరూపితమైందని అన్నారు.
ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జమ్మికుంట తహసీల్దార్ నల్ల వెంకటరెడ్డి, మున్సిపల్ కమిషనర్ ఎండీ ఆయాజ్, ఎంపీడీఓ పద్మావతి హాజరై క్రైస్తవ సమాజాన్ని ఉద్దేశించి మాట్లాడారు.
ఈ సందర్భంగా తహసీల్దార్ నల్ల వెంకటరెడ్డి మాట్లాడుతూ, తెలంగాణ ప్రభుత్వం అన్ని మతాలను సమానంగా గౌరవిస్తుందని, క్రైస్తవుల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ ముందుంటుందని స్పష్టం చేశారు. క్రైస్తవ దైవ సేవకుల సహవాసంలో కలసి వచ్చిన పలు వినతులను సానుకూలంగా పరిశీలిస్తామని, ముఖ్యంగా క్రైస్తవులకు సమాధుల తోటల కోసం భూమి కేటాయింపు అంశాన్ని ప్రభుత్వం సీరియస్‌గా తీసుకుంటుందని తెలిపారు.
ప్రభుత్వ క్రిస్మస్ వేడుకల సందర్భంగా ఇచ్చిన హామీ ప్రకారం, నియోజకవర్గాల వారీగా క్రైస్తవులు ఎవరైనా మరణించినప్పుడు సమాధి చేసేందుకు అవసరమైన సమాధుల తోట స్థలాలను కేటాయించేందుకు చర్యలు తీసుకుంటామని వెల్లడించడం క్రైస్తవ సమాజానికి ఎంతో భరోసా కలిగించే అంశమని అన్నారు.
మున్సిపల్ కమిషనర్ ఎండీ ఆయాజ్ మాట్లాడుతూ, జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలో క్రైస్తవ చర్చిల అభివ ృద్ధికి, ప్రార్థన మందిరాలకు అవసరమైన మౌలిక వసతులు కల్పించేందుకు అన్ని విధాల సహకరిస్తామని హామీ ఇచ్చారు. క్రైస్తవుల మతాచారాలు, పండుగలు, ప్రార్థన కార్యక్రమాలు శాంతియుతంగా, భద్రంగా నిర్వహించుకునేలా మున్సిపాలిటీ తరఫున పూర్తి సహకారం అందిస్తామని స్పష్టం చేశారు.
ఎంపీడీఓ పద్మావతి మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో నివసిస్తున్న క్రైస్తవుల సమస్యలను కూడా గుర్తించి పరిష్కరించేలా ప్రభుత్వ యంత్రాంగం పనిచేస్తుందని తెలిపారు. క్రైస్తవ సమాజం అభివ ృద్ధి చెందాలంటే ప్రభుత్వంతో పాటు ప్రజల భాగస్వామ్యం కూడా అవసరమని పేర్కొన్నారు.
ఈ సందర్భంగా క్రైస్తవ సంఘ నాయకులు మాట్లాడుతూ, గతంలో ఎన్నడూ లేనివిధంగా ప్రభుత్వ అధికారులు ప్రత్యక్షంగా క్రైస్తవుల సమస్యలను విని, పరిష్కార మార్గాలు సూచించడం ఎంతో సంతోషకరమని తెలిపారు. ముఖ్యంగా సమాధుల తోటలు, చర్చిల నిర్మాణానికి భూములు, ప్రార్థన మందిరాల రక్షణ, దైవ సేవకులకు భద్రత వంటి అంశాలపై స్పష్టమైన హామీలు ఇవ్వడం చారిత్రాత్మక నిర?యమని అన్నారు.
క్రైస్తవ ప్రార్థన మందిరాలు, చర్చిలు, దైవ సేవకులు, క్రైస్తవ విశ్వాసుల రక్షణ బాధ్యత ప్రభుత్వానిదేనని, అవసరమైన చోట ప్రభుత్వ భూములు అందించేందుకు ప్రయత్నిస్తామని తహసీల్దార్ నల్ల వెంకటరెడ్డి స్పష్టం చేశారు. ఈ నిర?యాలు క్రైస్తవ సమాజంలో నూతన ఆశలు రేపుతున్నాయని నాయకులు అభిప్రాయపడ్డారు.
ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ శ్రీనివాస్, గిర్దవార్లు నలువాల సత్యనారాయణ, గడ్డం శంకర్, సర్వేయర్ మనోజ్ రావు, వీణవంక గిర్దవరి రవి, క్రైస్తవ సంఘ పెద్దలు, దైవ సేవకులు, యువకులు, శ్రేయోభిలాషులు, క్రైస్తవ సోదరులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.
కార్యక్రమం ముగింపులో భారతదేశ ప్రజలందరికీ, తెలంగాణ రాష్ట్ర ప్రజలకు, ముఖ్యంగా కరీంనగర్ జిల్లా వాసులకు క్రిస్మస్ శు భాకాంక్షలు తెలియజేస్తూ, ప్రేమ, శాంతి, సౌభ్రాత ృత్వాలతో పండుగను ఘనంగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు.

## ఆరెగూడెం గ్రామపంచాయతీ పరిధిలో గ్రామ సర్పంచ్ చైతన్య హనుమంత్ రెడ్డి ఆధ్వర్యంలో

**– గొర్రె మేకలకు నట్టల మందులు పంపిణీ**

**కరపత్రం ప్రతినిధి వెల్దుర్తి మాసాయిపేట డిసెంబర్ 24**
మెదక్ జిల్లా వెల్దుర్తి మండలం ఆరెగూడెం గ్రామపంచాయతీ పరిధిలో ఉన్నటువంటి గొర్రె మేకలకు నటల మందులు గ్రామపంచాయతీ సర్పంచ్ చైతన్య హనుమంత రెడ్డి ఆధ్వర్యంలో పశు వైద్య శాఖ వైద్యులు సిబ్బంది ఆరెగూడెం గ్రామంలో ఉన్నటువంటి కురుమ యాదవులకు సంబంధించిన గొర్రె మేకలకు మందులను పంపిణీ చేయడం జరిగిందని గ్రామ సర్పంచ్ పశు వైద్య శాఖ సిబ్బంది తెలిపారు వెల్దుర్తి మండల కేంద్రంలోని ఉన్నటువంటి




గొర్రె మేకలకు మందుల పంపిణీ చేయడం జరుగుతుందని మండలంలోని కురుమ యాదవు లే కాకుండా గొర్రె మేకలను పెంచుకున్న వారు వెల్దుర్తి పశు వైద్యశాల కు వచ్చి నటల మందులను తీసుకోగలరని మీకు రావడానికి వీలుకాకుంటే మాకు సమాచారాన్ని ఇస్తే మీ గొర్రె మేకలు ఎక్కడ ఉన్నాయో అక్కడికి వచ్చి నటల మందులు వేయడం జరుగుతుందని పశువైద్య శాఖ సిబ్బంది తెలిపారు ఈ కార్యక్రమంలో ఆరెగూడెం ఉపసర్పంచ్ పాల్వంచ దుర్గయ్య బిఆర్ఎస్ పార్టీ నాయకులు సత్తిరెడ్డి కుస్తీ రాజు తదితరులు పాల్గొన్నారు

## జమ్మికుంట మున్సిపల్ కమిషనర్ ఎండి ఆయాజ్‌కు ఘనంగా జన్మదిన శుభాకాంక్షలు

– పట్టణాభివ ృద్ధికి అంకితభావంతో పనిచేస్తున్న అధికారిని సత్కరించిన పంతాటి రవీందర్ %--% ఎం.ఏ. రషీద్




**కరపత్రం ప్రతినిధి జమ్మికుంట, డిసెంబర్ 24**
కరీంనగర్ జిల్లా జమ్మికుంట మున్సిపాలిటీ అభివ ృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్న మున్సిపల్ కమిషనర్ ఎండి ఆయాజ్ జన్మదినోత్సవం సందర్భంగా జమ్మికుంట మున్సిపల్ కార్యాలయం ఆత్మీయతతో నిండిన వేడుకలకు వేదికైంది. పట్టణ ప్రజలకు మెరుగైన పాలన, పారదర్శక పరిపాలన అందించాలనే సంకల్పంతో నిరంతరం క ృషి చేస్తున్న కమిషనర్‌కు శు భాకాంక్షలు తెలియజేస్తూ తెలుగు భూమి న్యూస్ %ఌ% జాతీయ భూమి దినపత్రిక ఎడిటర్ పంతాటి రవీందర్తో పాటు సీఈఓ ఎం.ఏ. రషీద్ శాలువాతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా పంతాటి రవీందర్ మాట్లాడుతూ, జమ్మికుంట మున్సిపాలిటీకి గత ఏడాది కాలంగా ఎండి ఆయాజ్ అందిస్తున్న సేవలు ప్రశంసనీయం మాత్రమే కాకుండా ఆదర్శనీయమని అన్నారు. పట్టణంలో రోడ్లు, డ్రైనేజీ, పారిశుధ్యం, తాగునీరు, వీధి దీపాల నిర్వహణ వంటి ప్రాథమిక సదుపాయాల్లో గణనీయమైన మెరుగుదల కనిపిస్తోందని పేర్కొన్నారు. ప్రజా సమస్యలను తక్షణమే స్పందించి పరిష్కరిస్తూ, అధికార యంత్రాంగాన్ని సమన్వయంతో నడిపిస్తూ పట్టణాభివ ృద్ధికి బలమైన పునాది వేశారని కొనియాడారు.
సీఈఓ ఎం.ఏ. రషీద్ మాట్లాడుతూ, జమ్మికుంట మున్సిపాలిటీ ఒక క్రమబద్ధమైన, అభివ ృద్ధి దిశగా ప్రయాణించే పట్టణంగా రూపుదిద్దుకోవడంలో కమిషనర్ ఎండి ఆయాజ్ పాత్ర కీలకమని అన్నారు. ప్రజలతో నేరుగా మమేకమై, సమస్యలను విని, వాటికి కార్యాచరణ రూపకల్పన చేయడం ద్వారా ప్రజాభిమానం సంపాదించారని చెప్పారు. ఇటువంటి అధికారులు జమ్మికుంటకు మరికొంత కాలం సేవలందించాలన్నదే పట్టణ ప్రజల ఆకాంక్షగా మారిందని తెలిపారు.
ఈ సందర్భంగా కమిషనర్ ఎండి ఆయాజ్ స్పందిస్తూ, తన జన్మదినాన్ని పురస్కరించుకుని శుభాకాంక్షలు తెలియజేసిన పంతాటి రవీందర్, ఎం.ఏ. రషీద్‌లకు హ ృదయపూర్వక క ృతజ్ఞతలు తెలిపారు. జమ్మికుంట ప్రజల సహకారం, మున్సిపల్ సిబ్బంది అంకితభావం వల్లే అభివ ృద్ధి సాధ్యమవుతోందని అన్నారు. రాబోయే రోజుల్లో మరింత ప్రణాళికాబద్ధంగా అభివ ృద్ధి పనులు చేపట్టి, జమ్మికుంటను ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దేందుకు శక్తివంచన లేకుండా క ృషి చేస్తానని స్పష్టం చేశారు.
ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది, ప్రజాప్రతినిధులు, పట్టణ ప్రముఖులు పాల్గొని కమిషనర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమం మొత్తం సానుకూల వాతావరణంలో, అభివ ృద్ధి సంకల్పంతో సాగి చివరికి శుభాకాంక్షలతో ముగిసింది.

## ఏఎస్పిని మర్యాదపూర్వకంగా కలిసిన ఏపీపీ రజినీకాంత్

**కరపత్రం ప్రతినిధి వేములవాడ**
వేములవాడ సబ్ డివిజన్ ఏఎస్పీగా బాధ్యతలు చేపట్టిన రుత్విక్ సాయిని బుధవారం సబ్ కోర్టు ఏపీపీ అవధూత రజినీకాంత్ ఏఎస్పి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి, పూల మొక్క అందించి శు భాకాంక్షలు తెలిపారు.



## ఆయిల్ పామ్ అన్ని కాలాలకు అనుకూలం

**– మెరుగైన దిగుబడి..అధిక ఆదాయం**
**– రాజన్న సిరిసిల్ల జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్**
**– బోయినపల్లిలో ఆయిల్ పామ్ సాగు పై అవగాహన కార్యక్రమం**



**కరపత్రం ప్రతినిధి వేములవాడ**
ఆయిల్ పామ్ సాగు అన్ని కాలాలకు అనుకూలంగా ఉంటుదని, నాలుగో ఏడాది నుంచి అధిక దిగుబడి ఆదాయం వస్తుందని రాజన్న సిరిసిల్ల జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. ఆయిల్ పామ్ సాగు పై రైతులకు ఉద్యానవన, వ్యవసాయ, సహకార శాఖా ఆద్వర్యంలో బోయినపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆవరణలో బుధవారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించగా, ముఖ్య అతిథిగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరయ్యారు. ముందుగా ఆ మండలానికి చెందిన రైతులు తాము ఆయిల్ పామ్ సాగు చేసిన విధానం, పంట ఉత్పత్తి, ఆదాయం, అంతర పంటల సాగు పై తెలియజేసారు. ఆయిల్ పామ్ మొక్కలకు సబ్సిడీ పై ఇచ్చారని, అంతర పంటల సాగు, ఎరువులు, మొక్కల యాజమాన్యానికి ప్రతి ఏడాది డబ్బులు అందించారని వివరించారు.
అనంతరం ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ దేశం ప్రతి ఏడాది విదేశాల నుంచి నూనె దిగుమతి చేసుకుంటుందని తెలిపారు. ఆ దిగుమతుల భారం తగ్గించేందుకు, ఆయిల్ పామ్ లో స్వయం సంవ ృద్ధి సాధించేందుకు ఆయిల్ పామ్ సాగును ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని తెలిపారు. జిల్లాలో లోనే ఆయిల్ పామ్ మొక్కల నర్సరీ ఉందని, ప్రభుత్వం ఒక్క మొక్కకు రూ.193 సబ్సిడీ ఇస్తుందని, రైతులు ఒక్కో మొక్కకు కేవలం రూ. 20 చెల్లిస్తే సరిపోతుందని స్పష్టం చేశారు. డ్రిప్ ఇరిగేషన్ పరికరాలు సబ్సిడీ పై ఇస్తుందని వివరించారు.ఆయిల్ పామ్ సాగు చేసేందుకు ఎక్కువ మంది కూలీలు అవసరం లేదని, నిర్వహణ ఖర్చు చాలా తక్కువ అని తెలిపారు. నాలుగో ఏడాది నుంచి దిగుబడి మొదలు అవుతుందని, ప్రస్తుతం ఒక్క టన్నుకు రూ.19 వేలు ఉందని, పంట ఉత్పత్తి విక్రయించేందుకు ఎలాంటి ఇబ్బందులు ఉండవని, సిద్ధిపేట జిల్లాలోని నర్మెట్ట వద్ద ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ ఉందని వెల్లడించారు. మిగితా అన్ని పంటలతో పోలిస్తే దీని సాగుతో ఎన్నో లాబాలు ఉన్నాయని, అటవీ జంతువుల బాధ ఉండదని, ఇతర పర్యావరణ సమస్యలతో ఎలాంటి ఇబ్బంది లేదని స్పష్టం చేశారు. అంతర పంటలుగా కూరగాయలు, ఇతర పంటలు సాగు చేసుకోవచ్చని తెలిపారు. సాగు చేసేందుకు ఆసక్తి ఉన్న రైతులను ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ సందర్శనకు తీసుకువెళ్తామని పేర్కొన్నారు

**సాగుకు ముందుకు..**
అవగాహన సదస్సు ముగిసిన వెంటనే పలువురు రైతులు ఆయిల్ పామ్ సాగు చేసేందుకు ముందుకు వచ్చారు. వారు ఎన్ని ఎకరాల్లో సాగు చేస్తామో వివరాలు నమోదు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆ రైతులను ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ అభినందించారు. రైతులు మండలంలో సాగు చేసిన వారి నుంచి స్ఫూర్తి పొంది ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యానవన అధికారి శరత్ బాబు, జిల్లా సహకార అధికారి రామక ృష?, తహసిల్దార్ నారాయణరెడ్డి, సర్పంచ్ నల్ల మోహన్, రైతులు పాల్గొన్నారు.

## ఆయిల్ పామ్ సాగుపై రైతులకు అవగాహన



**కరపత్రం ప్రతినిధి వేములవాడ**
వేములవాడ పట్టణంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పీఏసీఎస్) కార్యాలయం వద్ద, అలాగే నాంపల్లి గ్రామంలో బుధవారం ఆయిల్ పామ్ సాగుపై రైతులకు అవగాహన సదస్సులు నిర్వహించారు.
ఈ సదస్సుల్లో ఆయిల్ పామ్ పంట యొక్క ప్రాధాన్యత, ఉపయోగాలు, సాగు విధానాలు, ప్రభుత్వ ప్రోత్సాహకాలు తదితర అంశాలపై రైతులకు వివరించారు. ఆయిల్ పామ్ సాగుతో రైతులకు కలిగే లాభాలు, దీరెకాలిక ఆదాయ అవకాశాలపై నిపుణులు అవగాహన కల్పించారు. వ్యవసాయ అధికారులు పెద్ద సంఖ్యలో విచ్చేసిన రైతుల సందేహాలను నివ ృత్తి చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యానవన అధికారి శరత్ బాబు, జిల్లా సహకార అధికారి రామక ృష?, పీఏసీఎస్ ఇంచార్జి ఛైర్మన్ రమాదేవి, మండల వ్యవసాయ అధికారి సాయి కిరణ్, వేములవాడ రూరల్ మండల వ్యవసాయ అధికారి వినీత, పీఏసీఎస్ సీఈవో లక్ష్మణ్ తో పాటు తదితరులు ఉన్నారు.

## ఆదర్శం భీమదేవరపల్లి సర్పంచ్

**– మొన్న గౌరవ వేతనం గ్రామ అభివ ృద్ధి కోసమేనని ప్రకటన**
**– నేడు పల్లె దవాఖానకు కుర్చీలు అందజేత**

**కరపత్రం ప్రతినిధి-భీమదేవరపల్లి:**
హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి సర్పంచ్ మాచర్ల కుమారస్వామి పదవి బాధ్యతలు చేపట్టిన రోజు నుండి గ్రామ అభివ ృద్ధి కోసం తమ ఉదారతను చాటుతున్నారు. పదవి బాధ్యతలు స్వీకరణ రోజున తనకు ప్రభుత్వము నుండి వచ్చే తన గౌరవ వేతనాన్ని గ్రామ అభివ ృద్ధి కోసం ఖర్చు చేస్తానని హామీ ఇచ్చారు. గ్రామ పల్లె దవాఖానను బుధవారం సందర్శించారు. కుర్చీలు లేకపోవడంతో దవాఖానకు వస్తున్న గర్భిణీలు, బాలింతలు కూర్చోవడానికి ఇబ్బందులు పడుతున్నారని సిబ్బంది ద్వారా తెలుసుకున్నారు. అప్పటికప్పుడే తన సొంత ఖర్చులతో కుర్చీలను కొనుగోలు చేసి దవాఖానలో ఏర్పాటు చేశారు. నూతన సర్పంచ్ మంచి పనులు చేస్తూ ఇతరులకు ఆదర్శంగా నిలుస్తున్నారని గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

